వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 26 జూన్ 2024



## ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 25 2024 (వాయిస్ టుడే) : గర్భిణులకు బాలింతలకు డయాలసిస్ పేషెంట్లకు అన్నదానం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు సల్ల ప్రసాద్ రెడ్డి-స్నేహలత, కోళ గోపాల్, కాడపాక మహేందర్ సహకారంతో గర్భిణులకు, బాలింతలకు, రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు చంద్రకళ, మధుకర్, భాస్కర్, సేవకులు మహేందర్, తిరుపతి, సమ్మయ్య, షాహిన్, మల్లేష్, వినయ్, డాక్టర్ లు ఆసుపత్రి సిబ్బంది, దాతలు పాల్గొన్నారు.



## డ్రైనేజి నాలాలను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: జిల్లాలోని పరకాల పురపాలక సంఘం పరిధిలోని పలుచోట్ల ఉన్న డ్రైనేజీ నిర్మాణం కోసం నాలాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ఇతర అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. పరకాల నుండి హుజురాబాద్ రోడ్ లోని బండ్ల బాట వద్ద డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించిన సర్వే పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, ఏసీపీ కిషోర్ కుమార్, పురపాలక సంఘం కమిషనర్ నర్సింగం, సర్వే, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆయిల్ పామ్ సాగు రైతులకు ప్రోత్సాహక నిధులు విడుదల

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 25 2024 (వాయిస్ టుడే) : ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రోత్సాహక నిధులు విడుదల అయినట్లు బెల్లంపల్లి మండల ఉద్యానవన శాఖ అధికారి సుప్రజ తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు మెయింటనెన్స్, అంతర పంట సాగును ప్రోత్సహించడానికి ఒక ఎకరానికి 4 వేలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 59 మంది రైతులకు 234 ఎకరాలకు 9,83,575/- నిధులను రైతు ఖాతాలో జమ చేసినట్లు వెల్లడించారు.



## తాళ్ళ గురిజాల రైతువేదికలో అంగన్వాడీ టీచర్లకు శిక్షణ

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 25 2024 (వాయిస్ టుడే) : నెన్నెల మండలానికి చెందిన అంగన్వాడీ టీచర్లకు మంగళవారం బెల్లంపల్లి మండలంలోని తాళ్ల గురిజాల రైతువేదికలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య, పాఠ్య ప్రణాళికపై సమగ్ర శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెల్లంపల్లి సీడీపీవో మాస ఉమాదేవి హాజరై తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా జూలై 1వ తేది నుండి అమలు కానున్న నూతన చట్టాలు

**నూతన చట్టాలపై జిల్లా పోలీస్ అధికారులకు సిబ్బందికి దశల వారీగా ముగిసిన శిక్షణా తరగతులు**

**ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలి**

**కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులకు నిర్వహించిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జోన్ 25) కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి ఉమెన్స్ కళాశాల నందు నూతన చట్టాల గురించి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ ఈ రోజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జులై ఒకటో తేదీ నుండి అమలులోకి రానున్న నూతన చట్టాల పట్ల ప్రతి ఒక్క పోలీసు అధికారి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ప్రతి సబ్ డివిజన్లోని అధికారులు సిబ్బందికి ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.జులై 1వ తేది నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,అందుకు అనుగుణంగా కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు.కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్),భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బి ఎన్ ఎస్ ఎస్),భారతీయ సాక్ష్యా అధినియం-2023 పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలమని,కొత్త చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన రావాలంటే ప్రతి ఒక్కరిలో నేర్చుకోవాలనే తపన ఉన్నప్పుడే సాధ్యం అవుతుందన్నారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు.అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చాన్నారు.అరెస్ట్,వాంగ్మూలం నమోదు నందు పాటించవలసిన జాగ్రత్తలు పాటిస్తూ నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించవలసిన తీరు,తదితర అంశాలపై కొత్త చట్టాలలో మార్పుల గురించి వివరించారు.భారతన్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ,అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాలను రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు.నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు,విధి విధానాలు,విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని,ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు,సిబ్బంది ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఈ నూతన చట్టాలపై పోలీసు అధికారులకు సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో సమన్వయాధికారిగా వ్యవహరించిన డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామీ కొత్తగూడెం సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు సిబ్బందికి శిక్షణకు సంభందించి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ని ఈ సందర్భంగా అభినందించారు.అదేవిధంగా ఈ తరగతుల ద్వారా శిక్షణను అందించిన సిఐ ఇంద్రశేనారెడ్డి మరియు ఎస్సై రాణాప్రతాప్ లను ఎస్పీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,సిఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్,శివప్రసాద్, ఇంద్రశేనారెడ్డి ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.




## మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దు: ఎస్సై ప్రవీణ్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 25 2024 (వాయిస్ టుడే) : కాసిపేట మండలంలోని మోడల్ స్కూల్, కాలేజీలో గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనపై పోలీసులు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ యువత చెడువ్యసనాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. గ్రామాల చుట్టుపక్కల గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు రవాణా వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.



## భూకబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి : సహిరా భాను

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి జూన్ 25 2024 (వాయిస్ టుడే) : పేదల భూములను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సహిరా భాను డిమాండ్ చేశారు. తాండూర్ మండలంలోని అంకెపల్లి శివారులో 18 ఎకరాల భూమిని చెన్నూరు, బెల్లంపల్లి ఎమ్మెల్యేల అనుచరులమని చెప్పుకుంటున్న మందమర్రికి చెందిన సదానంద, రాజన్న ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ విషయంపై తాండూర్ సీఐ, తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామన్నారు.

## ఊయల మెడకు చుట్టుకొని బాలుడి మృతి




చింతలమానేపల్లి, జూన్ 25: చీరతో కట్టిన ఊయల లో ఊగుతుండగా.. అదే చీర మెడకు చు ట్టుకొని ఓ బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం దిందాలో జరిగింది. దిందాకు చెందిన డగే నారాయణ-కాంతాబాయిలకు ముగ్గురు కూ తుర్లు, కుమారుడు అంజన్న (12) ఉ న్నారు. అంజన్న స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. మంగళవారం పాఠశాలకు వెళ్లకుండా మధ్యాహ్నం ఇంట్లో చీరతో కట్టిన ఊ యలలో ఊగుతుండగా.. చీర అంజన్న మెడకు చుట్టుకుంది. కొద్ది సేపటికి సో దరి ఇంట్లోకి వచ్చి చూడగా తమ్ముడు ఊయలకి చుట్టుకొని ఉండటాన్ని చూ సి కేకలు వేసింది. తల్లితోపాటు చుట్టుపక్కల వారు వచ్చి అంజన్నను ఊయ ల నుంచి బయటకు తీశారు. దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందాడు. నారాయణ ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేసినట్టు ఎస్సై నరేశ్ తెలిపారు.

## 4 వేల పింఛన్ ఇంకెప్పుడు?

**పింఛన్లు పెంచకుంటే ఉద్యమం.. జూలైలో విడతల వారీగా ఆందోళన**

**కేసీఆర్‌తో కలిసి సర్కారుపై పోరుబాట.. బీజేపీ, సీపీఐ, సీపీఎంనూ ఆహ్వానిస్తాం**

**ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ వెల్లడి**



ఖైరతాబాద్, జూన్ 25: చేయూత పథకం కింద సామాజిక పింఛన్ల సొమ్ము ను బకాయిలతో సహా జూలై 2లోపు లబ్ధిదారులకు పంపిణీ చేయాలని, లేకుంటే మూడు నుంచే ఉద్యమ కార్యాచరణ రూ పొందిస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో కలిసి పోరాటానికి దిగుతామని, ఉద్యమంలో భాగస్వాములు కావాలని బీజేపీ, సీపీఐ, సీపీఎంనూ ఆహ్వానిస్తామని తెలిపారు. హైదరాబాద్ సోమాజిగూడలో మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఏడు నెలల కాలంలో నెలకు రూ.896 కోట్ల చొప్పున సుమారు రూ.6,300 కోట్ల చేయూత పింఛన్ల సొమ్మును ప్రభు త్వం బకాయి పడిందని తేల్చిచెప్పారు. ఎగ్గొడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. దివ్యాంగులను మోసగించిన ఘన త కాంగ్రెస్ సర్కారుకే దక్కుతుందని ఎద్దేవాచేశారు. పింఛన్ల సొమ్మును ప్రభు త్వం పెంచకుంటే జూలై 3న హైదరాబాద్‌లో, 4న అన్ని జిల్లాల్లో రాజకీయ పార్టీలతో రౌండ్‌టేబుల్ సమావేశాలు ఏర్పా టు చేస్తామని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎంను కలుపుకొని పోతామని, అదేరోజు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి స్వయంగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని తాను కోరుతానని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావును కలిసి భవిష్యత్తు ఉద్యమానికి ఆహ్వానిస్తామని చెప్పారు. 5న కలెక్టరేట్ల ఎదుట వేలాది మందితో మహా ధర్నాలు, 6 నుంచి 16 వరకు కలెక్టరేట్ల ఎదుట దీక్షలకు దిగుతామని చెప్పారు. 17 నుంచి 31వరకు అన్ని మండలాల్లో దీక్షలు, ధర్నాలతో రోడ్ల దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు.

# మెపా మండల అధ్యక్షునిగా దాసరి రాజ్ కుమార్ ముదిరాజ్



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: జాతి అభివృద్ధి ఐక్యత కోసం ముదిరాజ్ యువత ముందుకు రావాలని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ కోరారు. మంగళవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ముదిరాజ్ లు ఐక్యంగా ఉండి పోరాడాలని అన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల మెపా అధ్యక్షుడి గా దాసరి రాజ్ కుమార్ ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు రాజ్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన మెపా రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ధన్యవాదాలు తెపుపుతూ జాతి అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శులు సింగారపు రామ కృష్ణ, దండు చిరంజీవి, నీరటి రాజు, చెన్నబోయిన సాయి శివ, దాసరి నవీన్, భాషబోయిన మహేందర్, మాచర్ల సుభాష్, సాయి తేజ, అబ్బరబోయిన వేణుగోపాల్ ముదిరాజ్ లతో పాటు కుల బంధువులు పాల్గొన్నారు.